తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
31 మార్చి 2026
సంపుటి 03
సంచిక 172
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com


## నక్సలిజం రహిత భారత్ లక్ష్యం



- ఆయుధాలు వీడాల్సిందే
- అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే సహించం
- గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన
- అమిత్ షా హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 30 (తరంగాలు ప్రతినిధి):** ఆయుధాలు పట్టి హింసా మార్గంలో వెళ్లేవారిని కేంద్ర ప్రభుత్వం ఎంతమాత్రం వదిలిపెట్టబోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. లోక్‌సభలో నక్సలిజం నిర్మూలనపై జరిగిన చర్చలో ఆయన

➤ మిగతా 2వ పేజిలో..



# కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థ


- ఆహార కల్తీపై ప్రత్యేక వ్యవస్థ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన
- సన్నబియ్యం పథకానికి ఏడాది పూర్తి
- రైతులకు ప్రోత్సాహం.. పంట మార్పిడి పై దృష్టి

**హైదరాబాద్, మార్చి 30 (తరంగాలు ప్రతినిధి):** రాష్ట్రంలో ఆహార కల్తీని నియంత్రించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే అమల్లో ఉన్న ఈగల్, హైడ్రా తరహాలోనే కల్తీ నివారణకు ప్రత్యేక మెకానిజం తీసుకొస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న కల్తీ నిరోధక చట్టాలను అధ్యయనం చేసి పటిష్ఠ చర్యలు చేపడతామని వెల్లడించారు.

రాష్ట్రంలో 3.39 కోట్ల మందికి పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పథకం ప్రారంభమై ఏడాది పూర్తైన

➤ మిగతా 2వ పేజిలో..

## బూత్ స్థాయిలో బలోపేతమే విజయ రహస్యం: మోదీ



- కార్యకర్తలకు ప్రధాని కీలక సూచనలు
- అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన అవసరం
- ఏఐ నకిలీ వీడియోలపై అప్రమత్తంగా ఉండాలి

**న్యూఢిల్లీ, మార్చి 30 (తరంగాలు ప్రతినిధి):** దేశ వ్యాప్తంగా పార్టీ బలోపేతంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక దిశానిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ముఖ్యంగా బూత్ స్థాయిలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన 'మేరా బూత్ సబ్‌సే మజబూత్ సంవాద్' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నమో యాప్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో

➤ మిగతా 2వ పేజిలో..



## శ్మశానంలో దాచిన సిలిండర్ల గుట్టు రట్టు

- బంజారాహిల్స్‌లో ఎల్పీజీ అక్రమ నిల్వల రాకెట్ బస్టు
- 414 సిలిండర్లు స్వాధీనం
- 10 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రూ.21.88 లక్షల ఆస్తి, 11 వాహనాల స్వాధీనం

**హైదరాబాద్, మార్చి 30 (తరంగాలు ప్రతినిధి):** నగరంలో ఎల్పీజీ సిలిండర్ల అక్రమ నిల్వల దందాను పోలీసులు ఛేదించారు. కమిషనర్ టాస్క్ ఫోర్స్ బృందం, బంజారాహిల్స్ పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త దాడుల్లో భారీ రాకెట్ వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని వి.సి. సజ్జనార్ వెల్లడించారు. పోలీసుల దాడుల్లో మొత్తం 414 ఎల్పీజీ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు బంజారాహిల్స్ ప్రాంతంలోని ఒక శ్మశానంలో ఈ సిలిండర్లను దాచిపెట్టి, మార్కెట్‌లో అధిక ధరలకు

➤ మిగతా 2వ పేజిలో..

## లేజర్ ఆయుధాల్లో భారత్ ముందడుగు



- డ్రోన్లను కూల్చిన డీఆర్‌డీఓ సిస్టమ్
- 30 కిలోవాట్ లేజర్‌తో డ్రోన్లను ధ్వంసం
- తక్కువ ఖర్చుతో వేగవంతమైన రక్షణ
- 300 కిలోవాట్ 'సూర్య' ప్రాజెక్ట్ దిశగా అడుగులు

**న్యూఢిల్లీ, మార్చి 30 (తరంగాలు ప్రతినిధి):** భారత రక్షణ రంగంలో కీలక పురోగతి నమోదైంది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) అభివృద్ధి చేసిన 30 కిలోవాట్ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ (లేజర్ ఆయుధం) డ్రోన్లను విజయవంతంగా కూల్చింది. ఈ సిస్టమ్ 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న డ్రోన్లు, స్వార్మ్ టార్గెట్లను క్షణాల్లో నిర్వీర్యం చేయగలదని అధికారులు తెలిపారు.ఈ 30 కిలోవాట్ ఐడీడీఐఎస్ ఎంకే–2ఏ సిస్టమ్‌ను దేశీయ పరిశ్రమలకు టెక్నాలజీ బదిలీ (టీఓటీ) చేయడానికి కూడా అనుమతించినట్లు వెల్లడించారు. దీని ద్వారా భారత్‌లో లేజర్ ఆధారిత రక్షణ వ్యవస్థల తయారీ మరింత వేగం పొందనుంది. సాంప్రదాయిక ఆయుధాలకంటే భిన్నంగా, లేజర్ ఆయుధాలు తక్కువ ఖర్చుతో పనిచేస్తాయి. ఒక్కో షాట్‌కు ఖర్చు చాలా తక్కువగా ఉండడంతో పాటు, లక్ష్యాన్ని కొన్ని సెకన్లలోనే నిర్వీర్యం చేయగలవు. దీంతో భవిష్యత్ యుద్ధాల్లో ఇవి కీలక పాత్ర పోషించనున్నాయి.డీఆర్‌డీఓ లేజర్ ఆయుధాల

➤ మిగతా 2వ పేజిలో..



## పొంగులేటిని బర్తరఫ్ చేయండి

- సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి
- పొంగులేటిపై చర్యలకు బీఆర్ఎస్ డిమాండ్
- లోక్ భవన్‌లో గవర్నర్‌తో భేటీ
- మైనింగ్ అక్రమాలపై ఆధారాలతో వినతి పత్రం అందజేత
- ప్రజా వనరులను కాపాడాల్సిన మంత్రే ఇలా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోంది
- హైకోర్టు జడ్జితో విచారణకు విజ్ఞప్తి
- గవర్నర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, మార్చి 30 (తరంగాలు ప్రతినిధి):** రాష్ట్రంలో రాజకీయంగా సంచలనంగా మారిన మైనింగ్ అక్రమాల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఆరోపణల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంత్రి చేస్తున్న అక్రమాలపై సమగ్ర వివరాలతో కూడిన వినతి పత్రాన్ని గవర్నర్‌కు అందజేశారు. ఈ భేటీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తో పాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి నిర్వహిస్తున్న మైనింగ్ కార్యకలాపాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని, వేల కోట్ల ప్రజా సంపద దోచుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.అక్రమ మైనింగ్‌కు సంబంధించిన పలు సాక్ష్యాధారాలను గవర్నర్‌కు సమర్పించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా, నిబంధనలు ఉల్లంఘిస్తూ మైనింగ్ కొనసాగుతోందని, దీనివల్ల ప్రభుత్వానికి భారీ నష్టం జరుగుతోందని వివరించారు. ప్రజా వనరులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న మంత్రే ఇలా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పారదర్శకంగా విచారణ జరగాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ముఖ్యంగా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర న్యాయ విచారణ చేపట్టాలని గవర్నర్‌ను కోరారు. ప్రభుత్వం నిర్వహించే విచారణపై విశ్వాసం లేదని, స్వతంత్ర సంస్థల ద్వారా దర్యాప్తు అవసరమని అభిప్రాయపడ్డారు. మంత్రి పదవిలో కొనసాగుతున్న సమయంలో

➤ మిగతా 2వ పేజిలో..

## మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారం

- అత్తాపూర్‌లో దారుణం..
- హాసన్‌నగర్‌లో ఘటన
- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు
- బాధితురాలికి వైద్య చికిత్స

**హైదరాబాద్, మార్చి 30 (తరంగాలు ప్రతినిధి):** నగరంలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. అత్తాపూర్

➤ మిగతా 2వ పేజిలో..



## జీవో 317ను వెంటనే రద్దు చేయాలి

- వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలి
- గతంలో పిసిసి చీఫ్‌గా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- సిఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ

**హైదరాబాద్, మార్చి 30 (తరంగాలు ప్రతినిధి):** జీవో నం.317 బాధితులకు వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ రాశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నం.317 వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని

➤ మిగతా 2వ పేజిలో..

## కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థ



➢ మొదటి పేజీ తరువాయి

సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శాసనసభ సెంట్రల్ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు సన్నబియ్యంతో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న దొడ్డుబియ్యాన్ని ప్రజలు వినియోగించకపోవడంతో మాఫియా పెరిగిందన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఖర్చు పెరిగినా పేదలకు ప్రయోజనం లేకపోయిందని పేర్కొన్నారు. అందుకే ప్రజలకు ఉపయోగపడే విధంగా సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.సన్నవడ్ల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించినట్లు సీఎం వివరించారు. రైతులను ప్రోత్సహించి, పంట మార్పిడి విధానాలపై అవగాహన కల్పించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వాణిజ్య పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తూ, రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## నక్సలిజం రహిత భారత్ లక్ష్యం

➢ మొదటి పేజీ తరువాయి

ప్రసంగిస్తూ, నక్సలైట్లు అందరూ తక్షణమే ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బస్తర్ ప్రాంతంలో నక్సలిజం దాదాపు అంతమైందని, అక్కడ ప్రతి గ్రామంలో పాఠశాలలను ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు. తెలంగాణలో సైతం అనేకమంది కీలక నక్సల్స్ నేతలు లొంగిపోవడం సానుకూల పరిణామమని, భారత్‌ను నక్సల్స్ రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆదివాసీల జీవితాల్లో ఎటువంటి మార్పు రాలేదని అమిత్ షా విమర్శించారు. ఎన్?డీఏ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే గిరిజన గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పించామని ఆయన తెలిపారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. నక్సలిజంపై పోరులో ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలిచారని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భద్రతా సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన ఘన నివాళులర్పించారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన వివరించారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగాన్ని ధిక్కరించి ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని అమిత్ షా ప్రశ్నించారు. పాఠశాలలు, ఆసుపత్రులు, బ్యాంకులను తగులబెట్టడం ద్వారా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ఆయన నిలదీశారు. నక్సలైట్లు వాడే ఆయుధాల్లో 52 శాతం పోలీసుల నుంచి దోచుకున్నవేనని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టుల ఎజెండాలో అభివృద్ధి లేదని, వారు కేవలం తమ ఉనికి కోసమే పోరాడుతున్నారని విమర్శించారు. నక్సలైట్లను భగత్ సింగ్, బిర్సా ముండా వంటి దేశభక్తులతో పోల్చడం తగదని, ప్రజలను చంపేవారు దేశభక్తులు కాలేరని ఆయన స్పష్టం చేశారు.

నక్సలిజం అనేది విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న సిద్ధాంతమని, వీరికి భారతీయ మహనీయులు కాకుండా మావో ఆదర్శం కావడం దురదృష్టకరమని హోంమంత్రి అన్నారు. చిన్నపిల్లల చేతికి తుపాకులు ఇచ్చి వారి జీవితాలను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నిరక్షరాస్యత పెరగడానికి నక్సలైట్లు విద్యా వ్యవస్థను ధ్వంసం చేయడమే కారణమని మండిపడ్డారు. చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుందని, హింస ద్వారా కాదని ఆయన హితవు పలికారు. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తామని, అయితే హింసను ప్రేరేపిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 2014 తర్వాత నక్సలిజం అణిచివేతలో కేంద్ర, రాష్ట్ర బలగాల మధ్య సమన్వయం పెరిగిందని అమిత్ షా తెలిపారు. ఆపరేషన్ ఆక్టోపస్, ఆపరేషన్ చక్రబంధ్ వంటి వ్యూహాత్మక చర్యల వల్ల నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. సుమారు 4 వేల మందికి పైగా నక్సలైట్లు లొంగిపోయారని, వేల సంఖ్యలో అరెస్టులు జరిగాయని వివరించారు. నక్సలిజం వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు న్యాయం చేసే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. దేశాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న మావోయిస్టు సిద్ధాంతాలను ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని ఆయన ముగించారు.

## బూత్ స్థాయిలో బలోపేతమే విజయ రహస్యం: మోదీ

➢ మొదటి పేజీ తరువాయి

నెలకొన్నాయని, అభివృద్ధి వేగం పెరిగిందని పేర్కొన్నారు. చిన్న పొరపాటు జరిగినా రాష్ట్రం మళ్లీ వెనుకబాట పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచించారు. ముఖ్యంగా ఏఐ సాంకేతికతతో రూపొందించే నకిలీ వీడియోలు ప్రజలను తప్పుదారి పట్టించే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి వాటిని గుర్తించి ప్రజలకు నిజాంశాలను వివరించడం కార్యకర్తల బాధ్యత అని చెప్పారు.గత ప్రభుత్వాలపై విమర్శలు చేస్తూ, తిరుగుబాటు సంస్థలు, విద్యార్థి సంఘాలతో సరైన ఒప్పందాలు కుదుర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని మోదీ ఆరోపించారు. దాంతో రాష్ట్రంలో దీర్ఘకాలం అశాంతి నెలకొన్నదని అన్నారు. ప్రస్తుతం శాంతి వాతావరణం నెలకొనడం అభివృద్ధికి దోహదపడుతోందని తెలిపారు. అస్సాంలో 126 సభ్యుల అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుత అసెంబ్లీలో బీజేపీకి 64 మంది సభ్యుల బలం ఉండగా, కూటమి భాగస్వామ్య పార్టీలతో కలిపి మెజారిటీ కొనసాగుతోంది. ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు కీలకంగా మారనున్నాయి.

## బూత్ స్థాయిలో బలోపేతమే విజయ రహస్యం: మోదీ

➢ మొదటి పేజీ తరువాయి

అస్సాంలో బీజేపీ-ఎన్డీయే కూటమి విజయంపై మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యకర్తలు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ప్రజల నుంచి వస్తున్న అభిప్రాయాలతో ప్రచారాన్ని మరింత బలోపేతం చేయవచ్చని చెప్పారు. రాష్ట్రంలో కూటమికి విస్తృత మద్దతు ఉందని తెలిపారు.అస్సాంలో గతంలో నెలకొన్న అస్థిర పరిస్థితులను గుర్తు చేసిన మోదీ, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. భారతీయ జనతా పార్టీ పాలనలో శాంతి, సుస్థిరత

## శ్మశానంలో దాచిన సిలిండర్ల గుట్టు రట్టు




➢ మొదటి పేజీ తరువాయి

విక్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు గుర్తించారు. ప్రజలకు అవసరమైన గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచి, కృత్రిమ కొరత సృష్టించి అక్రమ లాభాలు పొందడమే వారి లక్ష్యంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో 10 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 11 రవాణా వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.21.88 లక్షల విలువైన ఆస్తిని పోలీసులు సీజ్ చేశారు. ఈ రాకెట్ నగరంలో కొంతకాలంగా కొనసాగుతున్నట్లు అనుమానిస్తున్నారు.పోలీసుల దర్యాప్తులో ఈ అక్రమ దందా వెనుక పెద్ద నెట్వర్క్ ఉన్న అవకాశం ఉందని తెలుస్తోంది. మరిన్ని వ్యక్తుల ప్రమేయం ఉన్నదేమో తెలుసుకునేందుకు విచారణను విస్తరించారు. అవసరమైతే మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ప్రజలకు అందాల్సిన అవసరమైన వనరులను అక్రమంగా నిల్వ చేసి బ్లాక్ మార్కెటింగ్ చేయడం తీవ్ర నేరమని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. నగరంలో అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై నిఘా మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజా భద్రత, సరఫరా వ్యవస్థను కాపాడేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని వెల్లడించారు.

## లేజర్ ఆయుధాల్లో భారత్ ముందడుగు

➢ మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి రోడ్‌మ్యాప్ కూడా స్పష్టంగా రూపొందించింది. ఇప్పటికే 2 కిలోవాట్ (ఎంకే-1) వ్యవస్థ పనిచేస్తుండగా, 10 కిలోవాట్ (ఎంకే-2) ఉత్పత్తి దశలో ఉంది. 30 కిలోవాట్ (ఎంకే-2ఏ) పరీక్షలు విజయవంతమయ్యాయి. 50 కిలోవాట్ (ఎంకే-3) అభివృద్ధి దశలో ఉండగా, అత్యాధునిక 300 కిలోవాట్ 'సూర్య' ప్రాజెక్ట్‌పై కూడా పని జరుగుతోంది.భారత్ ఇప్పుడు కౌంటర్ డ్రోన్ రక్షణ నుంచి అధునాతన డైరెక్టెడ్ ఎనర్జీ వార్‌ఫేర్ దిశగా అడుగులు వేస్తోంది. లేయర్డ్ లేజర్ డిఫెన్స్ వ్యవస్థ ద్వారా భవిష్యత్ భద్రతా సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ అభివృద్ధి భారత్‌ను సాంకేతికంగా మరింత బలపరచడమే కాకుండా, స్వదేశీ రక్షణ సామర్థ్యాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే కీలక మైలురాయిగా నిలిచింది.

## జీవో 317ను వెంటనే రద్దు చేయాలి

లేఖలో పేర్కొన్నారు. జీవో 317ను వెంటనే రద్దు చేసి ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై అప్పటి సీఎం కేసీఆర్ లేఖ రాసిన విషయాన్ని కవిత గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. జీవో 317ను సమీక్షించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ విషయాన్ని కాంగ్రెస్ స్పష్టంగా పొందుపరిచినట్లు కవిత పేర్కొన్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు గతంలో ఈ బాధితులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని కవిత లేఖలో గుర్తు చేశారు. జీవో 317 వల్ల ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు. స్థానికతను గుర్తించే నిబంధనల్లో సమూల మార్పులు చేసి.. ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని కవిత లేఖలో పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారని లేఖలో గుర్తు చేశారు. వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే స్థానికతను గుర్తించే నిబంధనల్లోనూ సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత అప్పటికే వివిధ ఉమ్మడి జిల్లాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రాతిపాదికన కొత్త జిల్లాల్లో పోస్టింగ్స్ ఇచ్చారు. సీనియారిటీకి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఎనిమిదేళ్లు, అంతకన్నా తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులు, టీచర్లు ఆయా ఉమ్మడి జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏదో ఒక జిల్లాకు అలాట్ అయ్యారు. ఇలా ఉద్యోగులను కొత్త జిల్లాల వారీగా సర్దుబాటు చేయడానికి జీవో నం.317 తీసుకు వచ్చారు. . 2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జీవో నం.317ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని మీరు హామీ ఇచ్చారు. జీవో నం.317 బాధితుల సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు అప్పటి సీఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో సబ్ కమిటీని ఏర్పాటు చేశారు.

# పొంగులేటిని బర్తరఫ్ చేయండి





➢ మొదటి పేజీ తరువాయి


విచారణను ప్రభావితం చేసే అవకాశం ఉందని, అందుకే ముందుగా ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అక్రమాలు నిరూపితమైతే కఠిన చర్యలు తీసుకోవాలని గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా సంపదను రక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అక్రమ మైనింగ్ వ్యవహారంపై తమ పోరాటం కొనసాగుతుందని, పూర్తి స్థాయి విచారణ జరిగే వరకు వెనక్కి తగ్గబోమని బీఆర్ఎస్ స్పష్టం చేసింది.

## మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారం

➢ మొదటి పేజీ తరువాయి

పోలీస్ స్టేషన్ పరిధిలోని హాసన్‌నగర్‌లో మతిస్థిమితం లేని ఓ యువతిపై అత్యాచారం జరిగిన ఘటన కలకలం రేపింది. ఒంటరిగా ఉన్న యువతిని గమనించిన నిందితుడు ఇంట్లోకి చొరబడి ఈ దారుణానికి పాల్పడినట్లు సమాచారం.

ఈ ఘటన అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. కొంతసమయం తర్వాత ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు విషయం తెలుసుకుని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని నిందితుడిని గుర్తించారు. అదే ప్రాంతానికి చెందిన అఖిల్‌గా గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు.



బాధిత యువతిని తక్షణమే ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. కుటుంబ సభ్యులకు కూడా పోలీస్ అధికారులు మద్దతు అందిస్తున్నారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహిళల భద్రతపై మరింత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు ప్రాంతంలో అదనపు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. మహిళలపై నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

## ఇల్లందు భవిష్యత్ పై శ్రద్ధ లేని అమాత్యులు

• బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్



**ఇల్లందు ప్రతినిధి మార్చి 30,( తరంగాలు):** బొగ్గుకు పుట్టినిల్లయిన ఇల్లందు శతాబ్ద కాలం దేశానికి బొగ్గు అందించి విద్యుత్ వెలుగులు పంచిన సింగరేణి బొగ్గుట్ట, ఈ రోజు ప్రభుత్వాలు,పాలకుల పట్టింపు లేక గత భవిష్యత్తు కోల్పోయి ఉపాధి,వ్యాపారం,కోల్పోతూ ఇల్లందు ఏరియా గా గుర్తింపు కోల్పోతున్నప్పటికీ స్థానిక శాసన సభ్యులు,ఎంపీ ల దృష్టికి రాకపోవడం శోచనీయం అన్నారు. ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్న పూసపల్లి ఓ.సి కూడా త్రిశంకు స్వర్గంలో ఉందని. కొత్త మైన్స్ ఏర్పాటుకు ఎటువంటి కృషి జరగడం లేదు, పాలకులు, యూనియన్లు ఎందుకు ప్రయత్నించడం లేదో ప్రజలకు అర్థం కాని స్థితి లో ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ,తర్వాత ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ మంత్రుల సహకారం తీసుకుని అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఇల్లందు ప్రాంత అభివృద్ధి కోసం స్థానిక రాజకీయ పక్షాలు,ప్రజాసంఘాలు పూనుకుని,నాయకులపై ఒత్తిడి చేయాలని కోరుతున్నాం అని అన్నారు. బిజెపి పార్టీ బాధ్యతగా ఆ దిశగా మా ప్రయత్నాలు మేము చేస్తున్నాం. కాబట్టి అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఇల్లందు ప్రాంత అభివృద్ధికి కృషి చేయని పక్షంలో, ఈ ప్రాంత భవిష్యత్ కొరకు పాటుపడని వారు,ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రకటనలో తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన

• 2008-2009 బ్యాచ్ విద్యార్థులు17ఏళ్ల తరువాత కలుసుకున్న విద్యార్థులు.

• నాడు బోధించిన గురువులకు సన్మానం.



**కల్వకుర్తి, మార్చి 30, తరంగాలు ప్రతినిధి:**
తలకొండపల్లి మండలం లో 2008-2009 చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.సుమారు 17 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకోవడం జరిగింది. తలకొండపల్లి లో ఉన్నత పాఠశాలలో2008-2009బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.సుమారు 17 సంవత్సరాలు గడిచిన జ్ఞాపకాలను,చిలిపి చేష్టలు, అల్లరిని, నాటి అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఆత్మీయతను పంచుకున్నారు.నాడు బోధించిన గురువులతో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.పరమపదించిన గురువులకు,విద్యార్థులకు శాంతి చేకూరాలని మౌనం పాటించి సంతాపం తెలిపారు. తమను తాము పరిచయము చేసుకొనివారుఎంచేస్తున్నారు,వారి కుటుంబ సభ్యుల వివరాల తెలిపే పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఇన్ని సంవత్సరాల తర్వాత చిన్ననాటి మిత్రులను కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.ఈ బ్యాచ్ లోఉపాధ్యాయులుగా, ఉద్యోగులుగా,వ్యాపారవేత్తలు వివిధ వృత్తులలో స్థిరపడిన విద్యార్థులు వారి అనుభవాలనుపంచుకున్నారు.నాటి గురువులను ఘనంగా సన్మానించి పాద పూజచేశారు.ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాణి. శారద. వసుంధర. ఆంజనేయులు పూర్వ విద్యార్థులకు సందేశం ఇచ్చారు.17 సంవత్సరాలు గడచినా తర్వాత కూడా గురువులను గుర్తు పెట్టుకొని ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి సన్మానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.పూర్వ విద్యార్థులు ఆటపాటలలో గడిపారు.ఈ కార్యక్రమంలో 2008-2009 పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

## 4,లేబర్ కోడ్స్ రూల్స్ ప్రతులు దగ్ధం చేసిన (టి యు సి ఐ)

•తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్స్ అమలు చేయొద్దు.

**తొర్రూర్ మార్చి 30 తరంగాలు.**
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ప్రతులను తొర్రూర్ బస్టాండ్ ఎదురుగా తగలబెట్టారు. అనంతరం టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్స్,ను తెచ్చి ఏప్రిల్ ఒకటవ తారీకు అమలుకు పూనుకున్నదని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్స్ ను అమలు చేయొద్దనీ డిమాండ్ చేశారు. జరుగుతున్న శాసనసభలో లేబర్ కోడ్స్ అమలు చేయకుండా తీర్మానంచేయాలన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్,వేతన కోడ్ సామాజిక భద్రత కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ఈ నాలుగు లేబర్ కోడ్స్కార్మికులకు , తీవ్రమైన నష్టదాయకమనీ అన్నారు. 4, లేబర్ కోడ్ లతో కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే హక్కును లేకుండా చేస్తుందన్నారు.మహిళలను రాత్రి వేళలో పనిచేసుకునేందుకుఅవకాశం కలిపిస్తుందన్నారు. భవన నిర్మాణంలో ఎక్కువమంది మహిళాలే ఉన్నందున వారి భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉన్నది.ఇన్ఫోసిస్ అధినేతనారాయణ లాంటి కార్పొరేట్ సంస్థ ఆధిపతులు72 నుంచి 90 గంటలు అంటే 12 నుంచి 14 గంటలపాటుపనులు చేయాలని కార్మికులకు ఉపదేశాలు ఇస్తున్నారు.ఆయా ప్రకటనల ప్రభావంతో భవన నిర్మాణ రంగంలో పనిగంటలు పెరిగే ప్రమాదమున్నదని వారన్నారు. కార్మిక సంఘాల వ్యతిరేకతను పెడచెవినపెట్టి ఏప్రిల్ ఒకటి నుండి లేబర్ కోడ్స్ ను అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందన్నారు.2020 లో కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్ ల ను, రూపొందించింది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలను రద్దు చేయడాన్ని, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తేవడాన్నీ దేశవ్యాప్తంగా కార్మికులు కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వారన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ ఏరియా అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య, కార్యదర్శి ఎండీ షరీఫ్ నాయకులు అర్వపల్లి వెంకన్న, మురళి, సోమ నర్సయ్య,యాకయ్య,వెంకన్న, వెంకన్న, యకమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములు పేదలకు పంచుతాం





• ఏప్రిల్1నుండి ఇంటింటికి సీపీఐ మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి సీపీఐ జిల్లా కార్యదర్శి

**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 30,(తరంగాలు)** :మండలంలో అన్యాక్రాంతం అవుతున్నా ప్రభుత్వ భుములను వెలికితీసి అర్హులైనా పేదలకు పంచుతామని సీపీఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి అన్నారు. అలియబాద్ రెవెన్యూ లో ప్రభుత్వ భూమిలో పెదలతో పార్టీ మండల కార్యవర్గ సభ్యులు వడ్లకొండ సుధాకర్ అధ్యక్షత వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ అన్యాక్రాంతానికి గురైనా పరిస్థితి ఉంది కాబట్టి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో వెలికితీసి పేదలకు పంచినా చరిత్ర ఉందన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమించినా భూములను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చి ఇల్లు ఇచ్చేవరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఏప్రిల్ నెల1 వ తేదీనుండి జరుగు ఇంటింటికి సీపీఐ ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయకార్యదర్శి ఆది సాయన్న,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి.రమేష్, నాయకులు ఎండీ యాకుబ్ పాషా, బి కే ఎం యు జిల్లా నాయకులు మండల గట్టుమల్లు, మహిళ సమాఖ్య నాయకురాలు ఎండీ నుర్నిశ, వేల్పుల పెద్దరాములు, రాడపక సత్తయ్య, ఎండీ జాఫర్, మంద బుచ్చయ్య, వెంకన్న,కుక్కల శోభ, ఎండీ అలీఫా, కలకోట కనకయ్య, మందపురి రజిత, యాదగిరి, నిర్మలా, సుధాకర్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు



• రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎంపీడీవో- సునీల్ కుమార్ రాజ్, ఎస్సై - చాగర్ల రఘుపతి, సర్పంచ్- దాసరి రమేష్

• చలివేంద్రం దాత బుడిగె రాంబాబును సన్మానించిన గ్రామ పంచాయితీ పాలకవర్గం

**తరంగాలు, మార్చి:30, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

ఖానాపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు, కింది బస్టాండ్ సెంటర్లో దాత బుడిగె రాంబాబు సహకారంతో చలివేంద్రాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామస్తులు గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ముమ్ముందు జరిగే గ్రామ అవసరాలకు దాతలు తమ వంతు సహకారం అందించి అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి యడ్ల జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ, గ్రామస్తులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్- దాసరి రమేష్





**తరంగాలు, మార్చి:30, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

ఖానాపురం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి సర్పంచ్ దాసరి రమేష్, స్థానిక ఎస్సై చాగర్ల రఘుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఉప్పు రాజు,వార్డు సభ్యులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఖానాపురం మండల కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అంబేద్కర్ సాధించిన ఆశయ ఫలాలే నేడు ఎస్సీ, ఎస్టి, బీసీ, అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కిందని, ఆ మహనీయుడికి విగ్రహంతోనే సరైన నివాళులు అర్పించినట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు ముదుసు రమేష్, మరి శివరాజ్, రెంటాల రాజు, మర్రి రామస్వామి, మర్రి వంశీ, వల్లెపు శ్రీనివాస్, వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కందుల రమ, కామిశెట్టి లక్ష్మీ, శాఖమూరి ముఖేష్, గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, చలిగంటి మల్లికార్జున్, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమరమ్మ, తోటకూరి సంధ్య, మహమ్మద్ అజహార్, గుండ్ల పెల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
మంగళవారం, 31 మార్చి, 2026


# రంగాయ చెరువు ప్రాజెక్ట్ పనులు త్వరగా పూర్తి చేయండి



- ఎన్ హెచ్ 365 రహదారిపై బైఠాయించి నిరసన తెలిపిన రైతులు
- రోజుల్లో కాలువల పనులు పూర్తి చేయకపోతే రైతుల తిరుగుబాటు తప్పదు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డెడ్ లైన్

**తరంగాలు, మార్చి:30, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం రుద్రగూడెం లో రంగాయ చెరువు కాలువల పనులు పూర్తిచేసి పంటలకు నీళ్లు ఇవ్వాలని రైతులు నిరసన తెలిపారు. రామప్ప- రంగాయ చెరువు - పాకాల ప్రాజెక్ట్ లో భాగమైన కాలువల నిర్మాణ పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. రంగాయ చెరువు ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయకుండా రైతుల పంటలు, ఎండబెడుతున్నారన్నారు. బి.ఆర్.ఎస్ కు పేరు వస్తుందని పనులు పెండింగ్లో పెడుతున్నారన్నారు. రుద్రగూడెం రంగాయ చెరువు కాలువ వద్ద రోడ్డుపై బైఠాయించి రైతులు నిరసన తెలిపారు. ఈ నిరసనకు బి.ఆర్.ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ నిరసనకు బి.ఆర్.ఎస్ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గోదావరి జలాలను నర్సంపేట నియోజకవర్గానికి తరలించే క్రమంలో 3.5 ంటీఎ నీటిని రంగాయ చెరువుకు తరలించే పనులు విజయవంతంగా పూర్తి చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 2 ఏండ్లు పూర్తి అయినా నేటికీ కాలువల నిర్మాణం పనులు పూర్తి చేయలేదన్నారు. గోదావరి జలాలు రంగాయ చెరువులో అందుబాటులో ఉన్న కాలువల పనులు పూర్తిగా గత రెండు సంవత్సరాలుగా పంటలు ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. సుమారు 87% పనులు పూర్తయినా మిగిలిన పనులను పూర్తి చేయకుండా రైతుల పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతుందని మండిపడ్డారు. నర్సంపేట రైతాంగం బంగారు పంటలు పండించాలని గోదావరి జలాలను నర్సంపేటకు తీసుకురావడం జరిగిందన్నారు. తలాపుల నీళ్లు ఉన్నా చిన్న చిన్న పనులు పూర్తి చేయక రైతుల పంటలను ప్రభుత్వం ఎండబెడుతుందన్నారు. బి ఆర్ ఎస్ హయాంలో పూర్తయిన ప్రాజెక్టును అక్కడక్కడ మిగిలిపోయిన పనులను రెండేళ్లుగా పూర్తి చేయకుండా రైతులను కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు. నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల 68 గ్రామాల రైతుల పంటలకు సాగునీటిని అందించే రంగాయ చెరువు ప్రాజెక్ట్ ను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు. జిల్లాకు అనేకసార్లు వచ్చిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రంగాయ చెరువు ప్రాజెక్టు పై ఒక్కసారి కూడా అధికారులతో సమీక్ష చేయలేదన్నారు. 32 వేల 500 ఎకరాలకు సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్టు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను శాసనసభ్యుడిగా అద్భుతమైనటువంటి ప్రాజెక్టుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. రీ డిజైన్ చేసి ఒక ఎకరం ముంపు లేకుండా ప్రతి చెరువు కుంట ప్రత్యేక సర్వే నిర్వహించి అనేక అనుమతులు తీసుకువచ్చి, లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్, లింక్ మెయిన్ కెనాల్ ద్వారా 32 వేల 500 ఎకరాల పంటకు నీళ్లు ఇచ్చే ప్రాజెక్టుగా రూపొందించామన్నారు. 87 శాతం పనులను పూర్తి చేశాము కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 28 నెలలు గడిచిన ఒక్క శాతం పనులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టలేదు అన్నారు. ఒక్కనాడు కూడా సమీక్ష చేయలేదు కొత్తగా నిధులు రావాల్సిన అవసరం లేదు నిధులు మెగా ఏజెన్సీ టెండర్ ద్వారా 40 కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయి ఆ నిల్వ ఉన్న నిధులను ఖర్చు పెట్టండి అన్నారు. దొంతి మాధవరెడ్డి కాంట్రాక్టర్ కాబట్టి ఎప్పుడు ఊర్లు ముంచుదామా వేల ఎకరాల పంటను ముంచుదామా అమాయక గిరిజన భూములలో ప్రాజెక్టు కట్టి పెద్ద ఎత్తున కోట్ల రూపాయలు సంపాదించుకోవాలని ఆశ మాత్రమే ఉన్నది అన్నారు. కాలువల పనుల నిర్మాణం గురించి మరమ్మత్తుల గురించి ఎన్నడూ ఆలోచించలేదు అన్నారు. నిర్మాణమైన కాలువల నుండి గోదావరి జలాలు ప్రతి ఎకరానికి పోయే విధంగా పంట కాలువలు చిన్న కాలువలు తవ్వించడానికి ఇంకా 40 కోట్ల రూపాయలు నిధులు నిల్వ ఉన్నట్లు తెలిపారు. నిలువ ఉన్న నిధులను వెంటనే ఖర్చు చేయాలి అధికారులతో వెంటనే సమీక్ష నిర్వహించాలి ఎండాకాలం సీజన్ పూర్తయ్యే వరకు పంట కాలువలను పూర్తిచేసి రెండో పంటకు నిరంధించాలన్నారు. నేషనల్ హైవే 365 కి సంబంధించి కాలువ అటు ఇటు తవ్వడం జరిగింది 365 నేషనల్ హైవే కాబట్టి ఢిల్లీ నుంచి అనుమతులు రావాలని ఆనాడు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ఢిల్లీకి అనుమతుల కొరకు పంపివ్వడం జరిగిందన్నారు. దానికి సంబంధించి ఒక్కనాడు అధికార పార్టీ సమీక్షించే పరిస్థితి చేయలేదన్నారు. ఇప్పటికీ కూడా వాళ్ళు తవ్వే పరిస్థితి లేదు అనుమతులు తెచ్చే పరిస్థితి లేదన్నారు. రాజకీయ కుట్రలు ఏమైనా ఉంటే నాపైన చేయండి కానీ రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టు పైన కాదు అని అన్నారు. రంగాయ చెరువు కాలువల నిర్మాణం కోసం భూసేకరణలో భాగంగా నాడు రైతులకు మార్కెట్ ధరను మించి పరిహారం ఇప్పించడం జరిగిందన్నారు నేడు మిగిలిన కాలువలకు మార్కెట్ ధరను మించి రైతులకు చెల్లించాల్సిందే.. ఆ బాధ్యత బి.ఆర్.ఎస్ తీసుకుంటుందన్నారు. మిగిలిన పనులు పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి నెలరోజుల డెడ్ లైన్ విధిస్తున్నామన్నారు. లేనిపక్షంలో రైతుల తిరుగుబాటును కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మాధవరెడ్డి చవిచూడాల్సి ఉంటుందన్నారు. ఈ నిరసన ఆరంభం మాత్రమే తదుపరి నర్సంపేట నియోజకవర్గం మొత్తం, కలెక్టరేట్ ను ముట్టడిస్తామన్నారు. ప్రజలకు నీళ్లు ఇస్తే కెసిఆర్ కు పేరు వస్తుందని పనులను ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. నెల రోజుల్లో పనులను పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లేనిపక్షంలో రైతులు ఎమ్మెల్యేను గ్రామాల్లో చిరగనివ్వరని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ లు, నియోజకవర్గ కోఆర్డినేటర్, మండల పార్టీ అధ్యక్షులు, మండల ఎన్నికల కన్వీనర్, మాజీ ఎంపీపీ లు, మాజీ జడ్పిటిసిలు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, వైస్ ఎంపీపీ, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విజయలక్ష్మి ఆస్పత్రిపై చర్యలేవి

- నోటీసులతోనే సరిపెడుతున్న డీఎంహెచ్ వో
- ఇటీవలే ఓ మహిళ పట్ల వైద్యుడి అసభ్య ప్రవర్తన
- ఇంకా చర్యలు లేకపోవడంపై స్థానికంగా ఆగ్రహం
- పదేపదే నిబంధనల ఉల్లంఘనలు
- విచారణ జరుగుతోందంటూ సరిపెడుతున్న వైనం
- కొనసాగుతున్న షోకాజ్ నోటీసుల డ్రామా
- సర్వత్రా వ్యక్తమవుతున్న విమర్శలు

**తొర్రూరు మార్చి 30 తరంగాలు**

తొర్రూరు పట్టణంలోని విజయలక్ష్మి హాస్పిటల్పై వరుసగా ఆరోపణలు వెలువడుతున్నప్ప టికీ అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోక పోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇటీవల డాక్టర్ కిరణ్ కుమార్ ఓ మహిళ పట్ల అసభ్య ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చి నప్పటికీ ఇంకా చర్యలు తీసుకోకపోవడంపై స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రతి ఘటన తర్వాత షోకాజ్ నోటీసులు జారీ చేసి, విచారణ జరుగుతోందంటూ ప్రకటిం చడమే తప్ప వాస్తవానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నా రు. ఇటీవల డాక్టర్ కిరణ్ కుమార్పై వచ్చిన ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. ఇదే తరహాలో గతంలో కూడా ఆరో పణలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోలేదని స్థానికులు




మండిపడుతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విజయలక్ష్మి హాస్పిటల్పై పూర్తి స్థాయి విచారణ జరిపి, నిజానిజాలు వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పదేపదే జరుగుతున్నా.. చర్యలు సున్నాదితొర్రూరు పట్టణంలో ప్రజల భద్రత, నమ్మకం కాపాడడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతగా భావించి, తక్షణమే స్పష్టమైన నిర్ణయాలు తీసు కోవాలని వారు కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఘటనలు పునరావృతమవుతున్నప్పటికీ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై బీఎస్పీ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు ఈధునూరి ప్రసాద్ స్పందిస్తూ, తొర్రూరులో ఏ ఘటన జరిగినా డీఎంహెచ??వ షోకాజ్ నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. నెలలు గడిచినా విచారణ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారంటూ విమర్శించారు. ప్రజలు ప్రశ్నించినప్పుడు 'విచారణ జరుగుతోంది' అనే సమాధానం తప్ప, స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా చోటుచేసుకుంటున్న ఘటనలపై కూడా ఇదే విధానం కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. నోటీసులు జారీ చేసిన తర్వాత వాటి ఫలితాలపై ఎలాంటి స్పష్టత లేకుండా వ్యవహరించడంతో ప్రజల్లో నమ్మకంసన్నగిల్లుతోందన్నారు. బాధితులకు న్యాయం జరగాలంటే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



## బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి

- ఏప్రిల్ ఏడు నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ
- అదనపు కలెక్టర్ ఎన్ రవి



**హన్మకొండ ప్రతినిధి, మార్చి 30,తరంగాలు** : జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ రవి అన్నారు. సోమవారం కలెక్టరెట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ,సమీక్షా సమావేశం జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు. ఏప్రిల్ ఏడు నుండి పదిహేను వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ తో పాటు కమిటీ సభ్యులతో కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు. ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. సంస్థలకు సంబంధించిన భవనాల ఫిట్నెస్,వాటర్ ప్యూరిఫికేశన్,శానిటేషన్ సర్టిఫికెట్స్ సంబంధిత శాఖల నుండి తీసుకొనుటకు చర్యలు తీసుకుంటామనిఅన్నారు. జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించిన అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సూచనలతో రూపొందించుకోవాలని అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకావాలని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలోజిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, బాల సదనం సూపరింటెండెంట్ కళ్యాణి, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు సిస్టర్ సిరియాక్సోషల్ వర్కర్ సంగి చైతన్య , ఔట్ రీచ్ వర్కర్స్ విజయ్ కుమార్, సుజాత, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.85.61 లక్షలు బల్దియాకు చెల్లింపు

- ఐడీఓసీ భవన సముదాయాల పన్ను బకాయిల చెక్ అందజేసిన హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హన్మకొండ ప్రతినిధి,మార్చి 30,తరంగాలు :**

హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాలకు (ఐడీఓసీ) సంబంధించిన పన్ను బకాయిలుగా రూ. 85,61,262 మొత్తానికి చెక్ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ (బల్దియా) అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నగర పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు తమకు ఉన్న పన్ను బకాయిలను వెంటనే చెల్లించి బల్దియాకు సహకరించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర ముగింపుకు కేవలం ఒక రోజు మాత్రమే గడువు మిగిలి ఉన్న నేపథ్యంలో, మార్చి 31 అర్ధరాత్రి వరకు బల్దియా సేవా కేంద్రాలు నగరవ్యాప్తంగా పనిచేస్తాయని తెలిపారు. నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్తి పన్ను, నీటి పన్నుతో పాటు ఇతర బకాయిలను సమయానికి చెల్లించాలని కోరారు. పన్నుల చెల్లింపులో ప్రజల భాగస్వామ్యం నగర అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్లు (అడ్మిన్) సమ్మయ్య, బిర్రు శ్రీనివాస్, ఆర్ఐ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయిమట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

**కల్వకుర్తి మార్చ్ 30 తరంగాలు ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల కేంద్రంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట గౌడ్ ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇల్లుకు భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజాప్రభుత్వంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా మండల కేంద్రంలోని మోత్కు పార్వతమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగిందని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చొరవతో మంజూరు చేయిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు మారేపల్లి మంజుల శ్రీను, ముదికొండ రమేష్, నాయకులు కొయ్యల పుల్లయ్య, తుంగ శ్రీను ,క్యాసరపు మల్లేష్, ఉడుత వెంకయ్య,జంగిలి ఆనంద్ , ఉడుత పరమేష్, దేవిడ్,మట్టమల్లేష్ ,రాజు,లింగం తదితరులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
మంగళవారం, 31 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## విద్యార్థులు కలలు కనండి కలలను సాకారం చేసుకోండిసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి మార్చ్ 30 తరంగాలు ప్రతినిధి**
ఆమనగల్ పట్టణ కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ వారు నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకుముఖ్య అతిథిగా హాజరైనఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుడ టాస్క్ సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.అనంతరంవిద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సృజత్మక ప్రదర్శనలు ,నృత్యాలు ప్రేక్షకులనుఎంతగానో అలరించాయి, ఈసందర్భంగా చిన్నారులలోదాగిఉన్నప్రతిభనుఅభినందించినసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూఈ పోటీ ప్రపంచంలో ముందుకు రావాలంటే చిన్ననాటినుంచేక్రమశిక్షణ,పట్టుదల అలవాటు చేసుకోవాలని, చదువుపై దృష్టి పెట్టి ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకోవాలని సూచించారు. అలాగే,కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అనే ఏ.పీ.జే అబ్దుల్ కలాం ప్రేరణాత్మక సందేశాన్ని గుర్తుచేస్తూ,విద్యార్థులు తమ లక్ష్యాల దిశగా ధైర్యంగా ముందుకుసాగాలనిపేర్కొంటూ,తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి కాకుండా ప్రోత్సాహం ఇవ్వాలని,వారి ఆసక్తులను గుర్తించి సరైన మార్గంలో నడిపించాలని సూచించారు,అలాగే విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో గురువుల పాత్ర అత్యంత ముఖ్యమని,వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అనిపేర్కొన్నారు,ఈసందర్భంగాపాఠశాల యాజమాన్యం వారి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసి విలువైన సమయాన్ని కేటాయించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోపాఠశాల చైర్మన్ చుక్క అల్లాజి గౌడ్,అకడమిక్ అడ్వైసర్ సుదర్శన్ రెడ్డి,డైరెక్టర్ సావిత్రి ,కరస్పాండెంట్ సుజాతతో పాటునియోజవర్గ స్థానికప్రజాప్రతినిధులు,పాఠశాలఉపాధ్యాయిని,ఉపాధ్యాయు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి





• డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి

**వరంగల్ ప్రతినిధి, మార్చి 30,తరంగాలు** : జనగణన-2027 మొదటి విడతలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జనగణన సంచాలకులు భారతి హోళీకేరి సూచించారు.సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జనగణన, ఇండ్ల గణన, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులందరూ పూర్తి అవగాహనతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గణన చేపట్టాలని సూచించారు.దేశంలో తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. సన్నాహక చర్యలను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని, గణన ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, ప్రతి 300 ఇళ్లకు లేదా 750--800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించాలని తెలిపారు. హౌస్ లిస్టింగ్ బ్లాకులను సిద్ధం చేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, జిల్లాలో జనగణన-2027 మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమన్వయంతో సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణి, ముఖ్య ప్రణాళిక అధికారి చంద్రకళ, నర్సంపేట మున్సిపల్ కమిషనర్ భాస్కర్, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కేంద్ర ఉన్నత విద్యాసంస్థల్లో అన్యాయం

• వరంగల్‌లో కేంద్ర ఉన్నత విద్యాసంస్థల ఆవశ్యకతపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**న్యూఢిల్లీ, మార్చి 30,తరంగాలు** : వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డా. కడియం కావ్య తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఉన్నత విద్యాసంస్థలు ( హెచ్ ఈ ఎల్ ఎస్) పరిమితంగా ఉండటంపై లోక్‌సభలో ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పార్లమెంట్ లో ప్రశ్నోత్తర సమయంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రాష్ట్రంలో ఉన్న కేంద్ర ఉన్నత విద్యాసంస్థల సంఖ్య, వరంగల్‌లో వాటి స్థితి, 2023-25 కాలానికి మౌలిక వసతులు, పరిశోధన గ్రాంట్లు, డిజిటల్ లెర్నింగ్‌కు కేటాయించిన నిధుల వివరాలు కోరారు. అలాగే ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి, నియోజకవర్గ స్థాయిలో విద్యార్థుల నమోదు గణాంకాలు, కేంద్ర పథకాల కింద స్కాలర్‌షిప్ లబ్ధిదారుల వివరాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు కేంద్ర ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగారు.ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానంలో తెలంగాణలో కేవలం 9 కేంద్ర ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే ఉన్నాయని, వరంగల్ నియోజకవర్గంలో ఒక్క నిట్ మాత్రమే ఉందని వెల్లడించారు. అయితే రాష్ట్రంలో 35 కేంద్ర విద్యాలయాల్లో వరంగల్‌కు ఒకటే కేటాయించడం కూడా కేంద్ర వైఖరిని స్పష్టంగా చూపుతోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యలో నమోదు నిష్పత్తి దేశ సగటు కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, కేంద్రం నుంచి తగిన మౌలిక వసతులు, సంస్థలు అందకపోవడం రాష్ట్ర యువతకు నష్టం కలిగిస్తోందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్‌లో 1.65 లక్షలకుపైగా విద్యార్థులు ఉన్నప్పటికీ, కేంద్ర స్థాయి విద్యాసంస్థల విస్తరణ జరగకపోవడం దురదృష్టకరమని అన్నారు.నీట్ వరంగల్‌కు కేటాయించిన రూ.64.38 కోట్ల నిధులు సరిపోవని, కొత్త కేంద్ర విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డిమాండ్ చేశారు.కేంద్రం ప్రకటిస్తున్న పథకాలు కాగితాలపైనే మిగిలిపోకుండా, తెలంగాణలో భౌతికంగా సంస్థల రూపంలో కనిపించాలన్నారు.వరంగల్ వంటి అర్బన్-రూరల్ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రం తక్షణ చర్యలు తీసుకుని, విద్యా రంగంలో సమానత్వాన్ని పాటించాలని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి


•హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
•ప్రజావాణి కార్యక్రమానికి 138 అర్జీలు



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 30,తరంగాలు :**
ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు అదనపు కలెక్టర్ ఎన్. రవి లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్వీకరించారు. అర్జీలను అందిస్తూ ప్రజలు సమస్యలపై వివరాలు తెలియజేయగా కలెక్టర్ ఓపికగా విన్నారు. ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే జిల్లా అధికారులతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 138 అర్జీలు అందజేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి జిల్లా రెవెన్యూ అధికారి సత్య పాల్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి





• వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి,మార్చి 30,తరంగాలు** : ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, నిర్ణీత కాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, పారదర్శకంగా మరియు వేగవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతికతను వినియోగిస్తూ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా నేరుగా అనుసంధానం చేసి, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడే విధానాన్ని అమలు చేశారు. ఈ విధానంతో సంబంధిత అధికారులు సమస్యను వెంటనే అర్థం చేసుకుని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం కలిగిందని కలెక్టర్ తెలిపారు.అలాగే, నిరక్షరాస్యులైన దరఖాస్తుదారులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసి, సీనియర్ సిటిజన్లు మరియు రిటైర్డ్ ఉద్యోగుల సేవలను వినియోగిస్తూ ప్రతి వారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుదారుల కోసం ఆరోగ్య పరీక్షల హెల్త్ క్యాంప్‌ను కూడా ఏర్పాటు చేశారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 165 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 71, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 23, ఇతర శాఖలకు సంబంధించినవి 71 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు పంపించి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, డీఆర్డీఓ రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, తదితర శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
మంగళవారం, 31 మార్చి, 2026


# బ్రాహ్మణ పరిషత్ నిదులు వెంటనే మంజూరు చేయాలి

- ఆల్ ఇండియా బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు సుదర్శన్ ప్రసాద్ తివారి
- ఆల్ ఇండియా బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు సుదర్శన్ ప్రసాద్ తివారి ని కలిసిన తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము



**వరంగల్ ప్రతినిధి, మార్చి 30,తరంగాలు** : బ్రాహ్మణ పరిషత్ నిదులు వెంటనే మంజూరు చేయాలని ఆల్ ఇండియా బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు సుదర్శన్ ప్రసాద్ తివారి అన్నారు.సోమవారం వరంగల్ హరిత కాకతీయ హోటల్ నందు బ్రాహ్మణుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా ఆల్ ఇండియా బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు సుదర్శన్ ప్రసాద్ తివారి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము హరిత కాకతీయ హోటల్ లో ఆల్ ఇండియా బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు సుదర్శన్ ప్రసాద్ తివారి ని మర్యదపూర్వకంగా కలిసి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.అనంతరం సుదర్శన్ ప్రసాద్ తివారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బ్రాహ్మణ పరిషత్ నిదులు వెంటనే మంజూరు చేసి పేద బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# జీకే ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ప్రారంభించిన సర్పంచ్ భాగ్యమ్మ



**మహబూబాబాద్, మార్చి 30,తరంగాలు** : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని గుంజేడు రోడ్డులో ఏర్పాటు చేసిన జీకే మోటార్స్ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను స్థానిక సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. పెరుగుతున్న పెట్రోల్ ధరల నేపథ్యంలో సామాన్యులకు ఎలక్ట్రికల్ వాహనాలు ఎంతో మేలు చేస్తాయని ఈ సందర్భంగా ఆమె అన్నారు.షోరూం ప్రోప్రైటర్ గుగులోతు కిషన్ మాట్లాడుతూ.. వినియోగదారుల కోసం తమ షోరూంలో అన్ని రకాల ఎలక్ట్రికల్ వాహనాలు అందుబాటులో ఉన్నాయని...అన్ని రకాల ఫైనాన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని,?పాత వాహనాలను ఇచ్చి కొత్తవి తీసుకునే ఎక్స్ఛేంజ్ మేళా కూడా నిర్వహిస్తున్నామని వివరించారు.?పర్యావరణాన్ని కాపాడుతూ, తక్కువ ఖర్చుతో ప్రయాణించాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఖానాపురం.బి.మల్లేశం, శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం

- వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజం
- చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారు
- క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు చేయించాకోవాలి
- వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య




**వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 30,తరంగాలు** : డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైందని, డ్రైవర్ కంటి చూపు బాగా ఉంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతాడని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు.రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అరైవ్ అలైవ్ రెండో విడత అవగాహన కార్యక్రమాన్ని వరంగల్ సిపి సన్ ప్రిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య, సీఐ శ్రీనివాస్ రావు ప్రారంభించి మాట్లాడారు.రోడ్డు ప్రమాదాల నివారణలో కంటి చూపు కీలకమని అన్నారు .డ్రైవర్లు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ప్రయాణికుల భద్రతను కూడా కాపాడవచ్చని అన్నారు .కంటి వైద్య శిబిరం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యమని అన్నారు .చాలా కష్టతరమైన డ్రైవర్ వృత్తిని ఎంచుకుని ఆరోగ్యాలను లెక్క చేయకుండా డ్రైవర్లు నిర్విరామంగా కష్టపడుతున్నారన్నారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కాకతీయ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వరంగల్ వైద్య నిపుణుల బృందం సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన, పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్సై మేరుగు రాజు, పోలీస్ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల డ్రైవర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



**సంగెం మర్చి 30 తరంగాలు**

ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షురాలు గోలి సంధ్య ఆధ్వర్యంలో వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ, తహసిల్దార్ రాజకుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైద్యధికారి ఆశా వర్కర్లతో చర్చించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ ఆశ వర్కర్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశ వర్కర్లకు కనీస వేతనం 18 వేలు అమలు చేస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే నేటి వరకు ఆ హామీలు అమలు కాలేదని అన్నారు. ఆశా వర్కర్లు విధుల్లో మృతి చెందితే దహన సంస్కారాల 50 వేలు అందజేయాలని అన్నారు. ప్రమాదవ శక్తి అనారోగ్యంతో చనిపోయిన ఆశాల స్థానంలో కుటుంబంలో అర్హులైన వారిని నియమించాలని డిమాండ్ చేశారు. 2 నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని పీఎఫ్, ఈఎస్ఐ వంటి ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జిఎన్ఎమ్ ట్రైనింగ్ చేసినవారికి వెయిటేజ్ మార్కులు కలిపి పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఈ సమస్యలపై స్పందించిన వైద్య అధికారి వంశీకృష్ణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండి సుజాత, మచ్చ విజయ, కోతి కవిత, విజయ, సమ్మెట రాధిక, వేల్పుల పావని గడ్డం కళ్యాణి, ఝాన్సీ, గౌనె రాధిక, పద్మ, సోలా పద్మ, కృష్ణవేణి, జ్యోతి, రమ, రజిత, సుమలత, శైలజ, యాదలక్ష్మి, పూల, ముదురకోలా రజిత తదితరులు పాల్గొన్నారు.



# జనగణనలో మహత్తర సంస్కరణలు



- కొత్త విధానాలతో 16వ లెక్కలు ప్రారంభం
- ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా భారీ గణన కార్యక్రమం
- సహజీవన జంటలకు కుటుంబ హోదా.. సామాజిక మార్పులకు ప్రతిబింబం
- డిజిటల్ పద్ధతులు, స్వీయ నమోదు సదుపాయంతో పారదర్శకత పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 30 ? తరంగాలుగురు (ప్రతినిధి):** భారతదేశంలో జనాభా లెక్కల సేకరణలో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. కోవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడిన 16వ జనగణన ప్రక్రియను ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించనున్నారు. ఈసారి జనగణనను పూర్తిగా ఆధునిక సాంకేతికతతో నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. భారత ప్రభుత్వం ఈ ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, భవిష్యత్తు అభివృద్ధి విధానాలకు బలమైన డేటాను సేకరించడంపై దృష్టి సారించింది. ఈ జనగణనలో ముఖ్యమైన సంస్కరణగా, మారుతున్న సామాజిక వాస్తవాలను గుర్తిస్తూ సహజీవనంలో ఉన్న జంటలను కూడా 'కుటుంబం'గా పరిగణించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇది భారత సమాజంలో చోటుచేసుకుంటున్న మార్పులకు ప్రతిబింబంగా భావిస్తున్నారు. ఈ అంశాన్ని రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ వెల్లడించారు. సంప్రదాయ కుటుంబ నిర్మాణానికి పరిమితం కాకుండా, వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించే విధంగా ఈ మార్పు చేయడం విశేషం.జనగణన ప్రక్రియను రెండు ప్రధాన దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై 'గృహ గణన' (హౌస్ లిస్టింగ్)పై దృష్టి సారిస్తుంది. ఈ దశలో అధికారులు ఇంటింటికీ వెళ్లి గృహాల నిర్మాణం, వసతులు, నివాస పరిస్థితులపై సమాచారం సేకరిస్తారు. ముఖ్యంగా మొబైల్ యాప్‌లను వినియోగిస్తూ డిజిటల్ పద్ధతిలో డేటాను నమోదు చేయడం ద్వారా వేగం, ఖచ్చితత్వం పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. రెండో దశ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమై అసలైన జనాభా లెక్కల సేకరణను చేపడుతుంది. ఇందులో ప్రతి వ్యక్తి వివరాలను సమగ్రంగా నమోదు చేయనున్నారు. వయస్సు, లింగం, విద్య, ఉపాధి, సామాజిక స్థితి వంటి కీలక అంశాలను ఈ దశలో నమోదు చేస్తారు. దేశవ్యాప్తంగా లక్షలాది సిబ్బంది ఈ భారీ కార్యక్రమంలో పాల్గొననున్నారు.జనగణన కోసం కేంద్రం ప్రత్యేకంగా 33 ప్రశ్నలతో కూడిన సమగ్ర ప్రశ్నావళిని సిద్ధం చేసింది. ఇందులో కుటుంబ యజమాని వివరాలు, కులం, కమ్యూనిటీతో పాటు గృహోపకరణాలు, ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం, సైకిల్ నుంచి కార్ల వరకు వాహనాల వివరాలు సేకరిస్తారు. అదనంగా తాగునీటి వనరులు, మరుగుదొడ్ల వినియోగం, వంట గది సదుపాయాలు, ఉపయోగించే ఇంధనం, తృణధాన్యాల వినియోగం వంటి అంశాలు కూడా నమోదు చేస్తారు. ఈ వివరాలు దేశ అభివృద్ధి సూచికలను అంచనా వేయడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. ఈసారి మరో ముఖ్యమైన సౌకర్యంగా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. దీనివల్ల ప్రజలు తమ సమాచారాన్ని నేరుగా నమోదు చేయగలరు. ఇది పారదర్శకతను పెంచడమే కాకుండా, సమయం ఆదా చేయడంలో కూడా సహాయపడుతుంది. సాంకేతికతను వినియోగిస్తూ ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు.

భారతదేశంలో సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియ జరిగింది. దాదాపు 15 సంవత్సరాల విరామం తర్వాత జరుగుతున్న ఈ జనగణనపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ గణాంకాలు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల రూపకల్పన, నిధుల కేటాయింపులు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాల్లో కీలక మార్గదర్శకంగా నిలవనున్నాయి.

# సత్తాచాటిన తెలంగాణ క్రీడాకారులు..

## జాతీయ పారా తైక్వాండోలో 2వ ఓవరాల్ చాంపియన్‌షిప్

జాతీయ పారా తైక్వాండోలో 2వ ఓవరాల్ చాంపియన్‌షిప్ నాలుగవ జాతీయ పారా తైక్వాండో పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు చరిత్ర సృష్టించారు. ఈనెల 28, 29 తేదీల్లో బెంగళూరులోని కోరమంగళ స్టేడియంలో జరిగిన పోటీల్లో తెలంగాణ పారా తైక్వాండో అసోసియేషన్ (టీపీటీఏ) ఆధ్వర్యంలో పాల్గొన్న క్రీడాకారులు 3 పసిడి, 2 రజత, 3 కాంస్యాలతో మొత్తం 8 పతకాలు సాధించి జాతీయ స్థాయిలో 2వ ఓవరాల్ చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు.

హనుమకొండ మార్చి 30 : నాలుగవ జాతీయ పారా తైక్వాండో పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు చరిత్ర సృష్టించారు. ఈనెల 28, 29 తేదీల్లో బెంగళూరులోని కోరమంగళ స్టేడియంలో జరిగిన పోటీల్లో తెలంగాణ పారా తైక్వాండో అసోసియేషన్ (టీపీటీఏ) ఆధ్వర్యంలో పాల్గొన్న క్రీడాకారులు 3 పసిడి, 2 రజత, 3 కాంస్యాలతో మొత్తం 8 పతకాలు సాధించి జాతీయ స్థాయిలో 2వ ఓవరాల్ చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఎల్లావుల గౌతమ్‌యాదవ్ (పీ51), కే శివ (పీ52), కే లోకేశ్వరి (పీ33) బంగారు, ఎం మమత (పీ52), జీ రాజేశ్ (పీ53) వెండి, సాయక్ అబ్దుల్ (పీ52), సీ జ్ఞానేశ్వర్ (పీ52), ఎం లోకేష్ (కే44 అండర్–80 కేజీ) కాంస్య పతకాలు సాధించారు. వీరి విజయం దేశవ్యాప్తంగా పారా క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రధాన కార్యదర్శి ఎల్లావుల గణేశ్‌యాదవ్ అన్నారు.

# హీట్ వేవ్ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించాలి





**జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి,మార్చి 30,తరంగాలు :** వేసవిలో వడగాల్పులతో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద కలెక్టరేట్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లో వేసవి వడగాల్పుల కార్యాచరణ ప్రణాళిక-2026పై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్, పశుసంవర్ధక, మున్సిపల్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన చోట నీడ ఏర్పాట్లు, చలువేంద్రాలు ఏర్పాటు చేసి తాగునీటి సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) గణేష్, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరు వ్యాక్సినేషన్ వేయించుకోవాలి






**•వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి : 30 మార్చి, తరంగాలు :** వరంగల్ నగరంలోని ఐఎంఏ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 2026 హజ్ యాత్రికుల కోసం నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హజ్ యాత్ర ఎంతో పవిత్రమైనదని పేర్కొంటూ, యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యాక్సినేషన్ తప్పనిసరిగా పొందాలని సూచించారు. వ్యాక్సినేషన్ ద్వారా యాత్రికులు ఆరోగ్యంగా ఉండగలరని, నియమనిబంధనలు పాటిస్తూ యాత్రను సురక్షితంగా మరియు విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, హజ్ యాత్రికులందరికీ వ్యాక్సినేషన్ పూర్తిచేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

వరంగల్ జిల్లాలో మొత్తం 64 మంది హజ్ యాత్రికులు వైద్య పరీక్షలు పూర్తి చేసి ఫిట్నెస్ పొందగా, వారిలో నేడు 58 మంది వ్యాక్సినేషన్ పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ షా గులాబీ అఫ్జల్ బియాబాని,డిఐఓ డాక్టర్ ప్రకాష్, ఎంజీఎం ఆసుపత్రి నిపుణ వైద్యులు, వరంగల్ హజ్ సొసైటీ అధ్యక్షులు జనాబ్ మహ్మద్ సర్వర్ మొహియుద్దీన్ ఘాజీ, అడ్వకేట్ షేక్ అబ్దుల్ ఖలీల్, రబ్బాని ఇస్లామియా కాలేజ్ పాత విద్యార్థుల సంఘం అధ్యక్షులు మహ్మద్ అఫ్జల్ మొహియుద్దీన్, అలాగే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు హజ్ యాత్రికులు పాల్గొన్నారు.




# చదువుతోనే పిల్లల మొహంలో చిరునవ్వు






**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ ప్రతినిధి,30 మార్చి, తరంగాలు :చదువుతోనే పిల్లల మొహంలో చిరునవ్వు చూడగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.సోమవారం ఫోర్ట్ వరంగల్ మండలంలోని గుంటూరు పల్లి మండల ప్రాథమిక పాఠశాల యందు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ మరియు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ఎడ్యుకేషనల్ సామాగ్రి మరియు యూనిఫార్మ్ పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనేది పోలీసు మరియు వివిధ ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జరుగుతుందని అన్నారు.ఆ కార్యక్రమంలోనే భాగంగా స్కూలు బయట ఉన్న పిల్లలందరినీ గుర్తించి తప్పనిసరిగా స్కూల్లో చేర్పించాల్సిన అవకాశం ఉందని తెలిపారు. అందులో భాగంగానే వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కొరకు ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కుటుంబాలలోని పిల్లలకు సరైన విద్యా అవకాశాలు లేకుండా ఉన్న 120 బాలలను గుర్తించి వారిని అందర్నీ పాఠశాలల్లో చేర్పించడం జరిగింది. ఈ పిల్లలకు సరైన విద్య అందుటకు కు ప్రత్యేకమైన టీచర్స్ ను మరియు యూనిఫాం, బుక్స్ బ్యాగులు, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు విభాగం,ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం తో పాటు ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ వారిని సీపీ అభినందించారు.అంతేకాకుండా హాజరైన పిల్లలతో ముఖాముఖి నిర్వహించి మీరు ఏం చదువుతున్నారు. ఎటువంటి లక్ష్యాలను మీరు సాధిస్తారు అని చెప్పి పిల్లలతో మాట్లాడారు.అనంతరం వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పిల్లల రక్షణ సంరక్షణ విషయంలో అందరం సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎన్.రవి మాట్లాడుతూ ఇటుక బట్టీలో ఓనర్లు ఇతరులు గాని ఎవరైనా పిల్లల్ని పనిలో పెట్టుకున్నట్లైతే జీవనల్ జస్టిస్ యాక్టివ్ మరియు ఇతర చట్టాల ప్రకారం శిక్ష పడుతుందని సూచించారు. కావున ఇటుక బట్టిలా ఓనర్లు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించుటకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసిపి వెంకటేష్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్,ఎసస్ .ఐ సుధాకర్, ఎస్ ఐ శ్రీకాంత్, గుంటూరు పల్లి సర్పంచి శ్రీకాంత్, ఉపసర్పంచి దండ నరేష్ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ ,ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ ,ఎర్ర శ్రీకాంత్, కుమ్మరి రవికుమార్, ఐజిమ్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆనంద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వసుధ, డిసిపిఓ ఉమా షేర్ ఎన్జీవో కోఆర్డినేటర్ శిరీష దితరులతో పాటు గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డికి పితృవియోగం

• కొలను మధుసూదన్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ





**కరీంనగర్, మార్చి 30,తరంగాలు :** బిజెపి పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి తండ్రి కొలను మధుసూదన్ రెడ్డి స్వర్గస్థులయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి బిజెపి పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి తండ్రి కొలను మధుసూదన్ రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ని వన్నాల వెంకటరమణ పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ , మాజీ శాసనసభ్యులు రాజేశ్వర్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, బీజేపీ సీనియర్ నాయకులు వంగల సమ్మిరెడ్డి మరియు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# భారత్--యూరోపియన్ యూనియన్ సంబంధాలకు కొత్త ఊపిరి

- పార్లమెంట్లో యూరోపియన్ ప్రతినిధులతో భేటీ
- వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు
- ప్రజల మధ్య సంబంధాల బలోపేతంపై దృష్టి







**న్యూఢిల్లీ, మార్చి 30 ( తరంగాలు ప్రతినిధి):** భారత్-- యూరోపియన్ యూనియన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక సమావేశం జరిగింది. యూరోపియన్ పార్లమెంట్లో భారత్తో సంబంధాల ప్రతినిధి బృందానికి అధ్యక్షురాలు ఆంజెలికా నిబ్లర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భారత పార్లమెంట్ను సందర్శించింది.పార్లమెంట్ హౌస్లో జరిగిన ఈ సమావేశంలో యూరోపియన్ ప్రతినిధులతో భారత పార్లమెంటరీ సభ్యులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా యూరోపియన్ యూనియన్ కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ తొలి సమావేశం కూడా నిర్వహించడం విశేషంగా నిలిచింది.ఈ చర్చల్లో భారత్--ఈయూ మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం, పరస్పర విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థల బలోపేతంపై ప్రధానంగా చర్చించారు. ఇరు పక్షాలు తమ సంబంధాలను మరింత విస్తరించేందుకు ఆసక్తి వ్యక్తం చేశాయి. పార్లమెంటరీ మార్పిడి కార్యక్రమాలు రెండు దేశాల మధ్య సహకారానికి కీలకంగా నిలుస్తాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ మార్పిడి ద్వారా పరస్పర అవగాహన పెరుగుతుందని, ప్రజాస్వామ్య వ్యవస్థలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి సమావేశాలను మరింత విస్తరించి, ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. విద్య, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో కూడా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ భేటీ భారత్--యూరోపియన్ యూనియన్ సంబంధాల్లో మరో కీలక అడుగుగా నిలుస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరు పక్షాల మధ్య సహకారం మరింత విస్తరించనున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి.

# ఈ- ఆఫీస్ ద్వారా ఫైళ్ళ నిర్వహణ





- జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్
- నల్గొండఅర్బన్,

**మార్చ్ 30, తరంగాలు** :ఏప్రిల్ ఒకటి నుండి ఈ- ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఆదేశించారు. ఈ- ఆఫీస్ ద్వారా ఫైళ్ళ నిర్వహణ విషయమై ఇదివరకే జిల్లా అధికారులు, వారి సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు ఆయన చెప్పారు .అందువల్ల జిల్లా అధికారులందరూ ఈ- ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్ళ నిర్వహణకు సంసిద్ధం కావాలని ఆయన కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా ఏప్రిల్ 2 న గ్రామసభలు నిర్వహించాలని, అలాగే మున్సిపాలిటీలలో మున్సిపల్ వార్డు సభలు నిర్వహించాలని, ప్రభుత్వం జారీ చేసే సూచనల ప్రకారం గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని చెప్పారు. ఇదివరకు ఆదేశించినట్లు వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధి దారుల వివరాలను గ్రామసభలలో చదివి వినిపించాలని, గ్రామసభల్లో ప్రజలకు అర్థమయ్యే విధంగా ఫోటోలు, వీడియోలతో ప్రజెంటేషన్ ఇవ్వాలని, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమావేశాల మినిట్స్‌ను సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు.ప్రజా పాలన పరిధిలోకి రాని పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను ఉదాహరణకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా విద్యార్థులు పొందిన ఉపకార వేతనాల లబ్ధి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి, 6 గ్యారంటీ ల ద్వారా పొందిన లబ్ది అలాగే ధరణి కింద తిరుమలగిరి సాగర్ మండలాన్ని, భూభారతి కింద దేవరకొండ మండలంలో తీసుకున్న పైలెట్ ప్రాజెక్టును, కనగల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద సోలార్ రూఫ్ టాప్ ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల వివరాలను సైతం ప్రజలకు తెలియజేయాలని, అందువల్ల గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా వారీగా రూపొందించి వెంటనే సిపిఓ కు సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఈ- వేస్ట్ నిర్వహణ వివరాలు ఇవ్వాలన్నారు. పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి పెండెన్సీ ని తగ్గించాలన్నారు. రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభమైన దృష్ట్యా రానున్న రెండున్నర నెలలు అత్యంత కీలకమని, అలాగే జూన్ వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక, జనగణన, ధాన్యం కొనుగోలు, వంటి ముఖ్యమైన పథకాల ను అమలు చేయాల్సి ఉందని, జిల్లా అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అత్యవసరమైతే తప్ప, ఎవరికి సెలవులు ఉండవని స్పష్టం చేశారు.మండల ప్రత్యేక అధికారులు వారి మండలాలలో టెన్త్ పూర్తిచేసిన విద్యార్థులు ఎట్టి పరిస్థితులలో ఖాళీగా ఉండరాదని, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు చదువు మధ్యలో నిలిపి పెళ్లిళ్ల వైపు వెళ్లకుండా ప్రోత్సహించాలని చెప్పారు.ధాన్యం కొనుగోలు సమయంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని, డీఆర్‌డీఏ, మెప్మా తదితర శాఖలు ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ,అన్ని శాఖలలో పెండింగ్లో ఉన్న ఫైల్స్ వెంటనే క్లియర్ చేయాలని అన్నారు. అనంతరం మార్కెటింగ్ శాఖ ద్వారా 2025-2026రబీ ధాన్యం కొనుగోలుపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.27 వ జాతీయ సీనియర్ చెవిటి క్రీడల ఛాంపియన్షిప్ పోటీలలో మెడల్స్ పొందిన జిల్లా క్రీడాకారులను కలెక్టర్ అభినందించారు.కాగా సోమవారం నాటి ప్రజావాణికి మొత్తం 126 ఫిర్యాదులు రాగా,రెవెన్యూ శాఖకు 69,ఇతర శాఖలకు 57 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి , చండూర్ ఆర్డిఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,జిల్లా అధికారులు హాజరయ్యారు.

# త్రివిధ దళాల సంయుక్త విన్యాసం ‘ద్వీప్ శక్తి’ విజయవంతం

- తీర ప్రాంత రక్షణలో సమగ్ర సామర్థ్యాల ప్రదర్శన
- ఆర్మీ, నేవీ, వైమానిక దళాల సమన్వయ కార్యాచరణ
- ఆధునిక సాంకేతికతతో అత్యాధునిక విన్యాసాలు



**న్యూఢిల్లీ, మార్చి 30 ( తరంగాలు ప్రతినిధి)**: భారత తీర ప్రాంతాలు, ద్వీపాల రక్షణను మరింత బలోపేతం చేసే దిశగా త్రివిధ దళాలు సంయుక్తంగా నిర్వహించిన ‘ద్వీప్ శక్తి’ విన్యాసం విజయవంతంగా ముగిసింది. మార్చి 24 నుంచి 28 వరకు జరిగిన ఈ అత్యాధునిక సైనిక విన్యాసంలో భారత సైన్యం, భారత నౌకాదళం, భారత వైమానిక దళం సమన్వయంతో పాల్గొన్నాయి. ఈ విన్యాసంలో తీర ప్రాంత రక్షణ, ద్వీపాల భద్రత, అత్యవసర ప్రతిస్పందన సామర్థ్యాలను పరీక్షించారు. సంయుక్త దళాలు అమ్ఫిబియస్ దాడులు, సముద్ర ఆధిపత్య ఆపరేషన్లు, క్లిష్టమైన బీచ్ ల్యాండింగ్ వ్యూహాలను విజయవంతంగా అమలు చేశాయి. అత్యాధునిక పరికరాలు, డ్రోన్ సాంకేతికత వినియోగంతో ఈ విన్యాసం నిర్వహించబడింది. యుద్ధ పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యం, ఖచ్చితత్వం, దళాల మధ్య సమన్వయం ఈ విన్యాసంలో స్పష్టంగా ప్రతిఫలించింది. ఈ విన్యాసం ద్వారా త్రివిధ దళాల మధ్య సమగ్ర కార్యాచరణ పద్ధతులు మరింత మెరుగుపడ్డాయి. టాక్టిక్స్, టెక్నిక్స్, ప్రొసీజర్లను సవరించి భవిష్యత్తు సవాళ్లకు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. దేశ సముద్ర సరిహద్దులు, ద్వీపాల భద్రతను కాపాడడంలో ఈ విన్యాసం కీలకంగా మారనుంది. బహుళ రంగాల్లో సమన్వయంతో పనిచేసే సామర్థ్యాన్ని ఈ కార్యక్రమం మరింత బలోపేతం చేసింది. భారత సాయుధ దళాలు అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ దేశ భద్రతకు కట్టుబడి ఉన్నాయని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంయుక్త విన్యాసాలు నిర్వహిస్తూ సైనిక శక్తిని మరింత పెంపొందించనున్నట్లు పేర్కొన్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో ఎంపీలకు అల్పాహార విందు

- వివిధ రాష్ట్రాల ఎంపీలతో రాష్ట్రపతి భేటీ
- సాంస్కృతిక కేంద్రంలో ప్రత్యేక సమావేశం
- పరస్పర చర్చలకు వేదికగా కార్యక్రమం





**న్యూఢిల్లీ, మార్చి 30 ( తరంగాలు ప్రతినిధి)**: దేశ రాజధానిలోని రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ద్రౌపది ముర్ము బీహార్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ రాష్ట్రాలకు చెందిన పార్లమెంట్ సభ్యులకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ కార్యక్రమం రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో జరిగింది. ఎంపీలతో రాష్ట్రపతి సౌహార్దపూర్వకంగా మాట్లాడి, వివిధ అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా ఉత్తర, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో రాష్ట్రపతి సంభాషణ జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాంతీయ అభివృద్ధి, ప్రజల అవసరాలపై అవగాహన పెంపు లక్ష్యంగా ఈ సమావేశం కొనసాగింది.రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ఈ అల్పాహార సమావేశం పరస్పర సంబంధాలను బలోపేతం చేయడంలో కీలకంగా నిలిచింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం పెంపుకు ఇది దోహదపడుతుందని భావిస్తున్నారు. ఇలాంటి సమావేశాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, ప్రజాప్రతినిధులతో నిరంతర సంప్రదింపులు కొనసాగించడం ద్వారా పరిపాలనలో సమగ్రత సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.

# వైమానిక దళంలో క్రీడా ప్రతిభకు గౌరవం






- క్రీడాకారులకు ఘన సత్కారం
- అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారికి పురస్కారాలు
- వైమానిక దళాధిపతి చేతుల మీదుగా సత్కారం

**న్యూఢిల్లీ, మార్చి 30 (తరంగాలు ప్రతినిధి)**: భారత వైమానిక దళం క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, జట్లను సత్కరించింది. సేవలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు ఈ గౌరవం అందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 32 మంది క్రీడాకారులు, సపోర్ట్ స్టాఫ్‌తో పాటు 5 వైమానిక దళ జట్లు, 3 పరా అథ్లెట్లను సత్కరించారు. వారి కృషి, విజయాలను గుర్తిస్తూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.వైమానిక దళాధిపతి ఏపీ సింగ్ చేతుల మీదుగా ఈ సత్కార కార్యక్రమం జరిగింది. క్రీడా రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహించడం ద్వారా మరింత ఉత్తేజం కలిగిస్తామని ఆయన పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని తెలిపారు. సైన్యంలో సేవలందించే సిబ్బందికి క్రీడలు ముఖ్యమని, ఈ దిశగా వైమానిక దళం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. వైమానిక దళం క్రీడా రంగంలో కూడా దేశానికి గర్వకారణంగా నిలుస్తోందని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ సత్కార కార్యక్రమం ద్వారా క్రీడాకారుల కృషిని గుర్తిస్తూ, మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించడం లక్ష్యంగా ఉందని తెలిపారు.




# బౌలింగ్‌లో వేరియేషన్స్ చూపాలి

### వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌పై శ్రీకాంత్ పెదవి విరుపు



చెన్నై,మార్చి30 టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గత కొంత కాలంగా ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. టీ20 ప్రపంచ కప్ 2026 ఆదిలో అద్భుతంగా బౌలింగ్ వేసిన వరుణ్.. క్రమంగా గతి తప్పి భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఐపీఎల్‌లోనూ అదే రీతి కొనసాగుతోంది. కేకేఆర్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తోన్న అతడు.. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 ఓవర్లు వేసి 48 పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. దీంతో అతడి బౌలింగ్ శైలిపై టీమిండియా మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశాడు.'బంతిని విభిన్నంగా వేయడం, లెగ్ స్పిన్ సంధించడాన్ని నేర్చుకోనంత వరకు వరుణ్ చక్రవర్తి ఇబ్బందిపడుతూనే ఉంటాడు. ఎప్పుడూ గూగ్లీలు వేయడం వర్కౌట్ అవ్వదు. బౌలింగ్‌లో వేరియేషన్స్ చూపించాలి. కొన్నిసార్లు లెగ్ స్పిన్ వేయాలి. ఇప్పుడైతే అతడి బౌలింగ్‌లో ఎలాంటి మిస్టరీ లేదు. అదంతా హిస్టరీగా మారిపోయింది. బ్యాటర్లకు కాస్త దూరంగా బంతిని విసరాలి. అప్పుడు షాట్లు కొట్టేందుకు ప్రయత్నించి వికెట్లు ఇస్తారు. దీంతో తర్వాత వచ్చే బ్యాటర్లు కాస్త జంకుతారు. ఇక్కడ ఆయా జట్ల సారథులకూ ఓ మాట చెబుతున్నా. ఇప్పుడు వరుణ్‌కు పవర్ ప్లేలో బౌలింగ్ ఇవ్వొద్దు. ముంబైతో మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఇలానే వరుణ్ వేసిన తొలి ఓవర్లో దూకుడుగా పరుగులు రాబట్టాడు. దాంతో వరుణ్ ఆత్మవిశ్వాసం సన్నగిల్లింది’ అని క్రిష్ శ్రీకాంత్ వెల్లడించాడు.

# వివాదంలో ఫుట్‌బాల్ ఫెడరేషన్ చీఫ్ కల్యాణ్ చౌబే

### వేధింపు ఆరోపణలు చేసిన మహిళల ఫుట్‌బాల్ కమిటీ ఛైర్మన్ వాలంకా

న్యూఢిల్లీ,మార్చి30 ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ చీఫ్ కల్యాణ్ చౌబేపై వివాదంలో చిక్కుకున్నారు. ఆయనపై ఏఐఎఫ్ఎఫ్ మహిళల ఫుట్‌బాల్ కమిటీ ఛైర్మన్ వాలంకా అలెమావో వేధింపుల ఆరోపణలు చేశారు. మార్చి 29న ఢిల్లీలోని ఫుట్‌బాల్ హౌస్‌లో జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. తనను సీనియర్ అధికారులు హేళన చేశారని, వేధించారని ఆరోపించారు. భారత మహిళల ఆసియా కప్ క్యాంపెయిన్‌లో భాగంగా పాలనాపరమైన లోపాలను ఇటీవల ఆమె ఎత్తిచూపిన నేపథ్యంలో ఈ వ్యవహారం వెలుగులోకి రావడం గమనార్హం.చౌబే, ఇతర సీనియర్ అధికారుల చర్యలను ప్రస్తావిస్తూ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కు అలెమావో లేఖ రాశారు. ‘చౌబే, ఏఐఎఫ్ఎఫ్ ఉపాధ్యక్షుడు ఎన్.ఎ.హారిస్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం.సత్యనారాయన్ ప్రవర్తనను మీ ముందు ఉంచాలనుకుం టున్నాను. నా గొంతు అణచివేయడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి.